జిల్లాలో నీ 166.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

పోడూరు, పెన్ పవర్, జూలై -29: జిల్లాలో గడిచిన 24 గంటల్లో 166.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది, ఆదివారం ఉదయం 8 గంటల నుండి సోమవారం ఉదయం 8 గంటల వరకు ఈ వర్షపాతం నమోదు అయినట్లు వాతావరణ శాఖ అధికారి వెల్లడించారు. అత్యధికంగా 21 మిల్లీమీటర్ల వర్షపాతం పాలకొల్లు నమోదు కాగా అత్యల్పంగా 1.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. జిల్లాలోని 20 మండలాల్లో సరాసరి 8.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వారు తెలిపారు

పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

ఏపీలో శాంతిభద్రతల తక్షణం పునరుద్ధరించండి.

- **తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి డిమాండ్.**

పెన్ పవర్ - తిరుపతి.జూలై 29: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతిభద్రతలను తక్షణం పునరుద్ధరించేలా కేంద్ర హోంశాఖ మంత్రిత్వ శాఖ, అలాగే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి డిమాండ్ చేశారు. లోక్‌సభలో సోమవారం ప్రత్యేక అధికరణ 377 కింద తిరుపతి ఎంపీ ఈ విషయాన్ని లేవనెత్తారు. ఎంపీ మాట్లాడుతూ తమ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భద్రత అత్యంత ఆందోళనకరంగా ఉందన్నారు. జెడ్ సెక్యూరిటీ భద్రతకు అర్హులైనప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన రక్షణ కల్పించడంలో విఫలమైందని సభ దృష్టికి తీసుకెళ్లారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌కు జెడ్ సెక్యూరిటీకి బదులు 4o4 సెక్యూరిటీ మాత్రమే కేటాయించారని ఆయన అన్నారు. 2019, 2024లో తమ నాయకుడు జగన్‌పై దాడులు జరిగిన విషయాన్ని ఎంపీ ప్రస్తావించారు. ఇప్పటికైనా వైఎస్ జగన్‌కు తగిన భద్రత కల్పించేందుకు ఏపీ ప్రభుత్వానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వైసీపీ ఎంపీలు, మాజీ ఎంపీలను చట్టాన్ని అమలు చేసే సంస్థలు అడ్డుకుంటున్నాయని గురుమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు.



తమ ఎంపీలు, మాజీ ఎంపీలపై అన్యాయంగా కేసులు నమోదు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తమ ఎంపీలు, మాజీ ఎంపీలపై దాడులు ప్రజాస్వామ్యంపై దాడిని సూచిస్తున్నాయని ఎంపీ తెలిపారు. ఏపీలో తక్షణం శాంతిభద్రతలను పునరుద్ధరించాలని, చట్టబద్ధమైన పాలనను నెలకొల్పాలని ఆయన కోరారు. అలాగే పౌరులందరి భద్రతను కాపాడాలన్నారు. విభిన్న రాజకీయ విశ్వాసాలను కలిగిన నాయకులను లక్ష్యంగా చేసుకుని చేస్తున్న దాడుల్ని అరికట్టాలన్నారు. ఈ మేరకు హోం, పార్లమెంట్ వ్యవహారాల మంత్రిత్వశాఖలు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హృదయపూర్వకంగా డాక్టర్ గురుమూర్తి అభ్యర్థించారు.

విద్యుత్ అధికారులకు జేజేలు పలుకుతున్నా ప్రజలు

- **ప్రాణాలకు తెగించి విధి నిర్వహణలో**

కూనవరం,పెన్ పవర్,జూలై 29. గోదావరి,శబరి రెండు నదులు ఉగ్రరూపాన్ని తలపిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు ఏమాత్రం అలసత్వం చేయకుండా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా, ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా విధి నిర్వహణలో నిమగ్నమై ఉన్నారు. భద్రాచలం వద్ద 53.60 అడుగుల మూడవ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్న,విద్యుత్ స్తంభాలు నీళ్లలో మునిగిన ప్రాణాలకు తెగించి పడవలపై వెళ్లి 11 కెవి విద్యుత్తు లైను యాంగులర్ ద్వారా పైకి లేపి,గోదావరి వరద ముంపు కానీ ప్రదేశాలలో నిరంతరం విద్యుత్ అంతరాయం కలగకుండా 60 అడుగుల వరకు విద్యుత్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రాణాలకు తెగించి నిండు గోదారిలో పడవ లో నిరంతరం దస్తి కాస్తు ఉన్నారు. ఏ డి ఈ మలాకి,పరుషరాం,ప్రసన్న కుమార్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

తెలుగుదేశం నాయకులపై దాడులు చేస్తే సహించం : గాలి మురళి నాయుడు.

పెన్ పవర్ - తొట్టంబేడు.జూలై 29: శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలంలోని గుండేలి గుంట పంచాయతీ, కొత్త కండ్రిగ హరిజనవాడలో గత ఐదు సంవత్సరాలుగా వైసిపి నాయకులు చేసిన దాడులు, కేసులు కో కొల్లలుగా ఉన్నాయి. అయినా అన్ని కేసులను భరించి కోర్టులకు తిరుగుతున్న సమయంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పంచాయితీలో అత్యధిక మెజారిటీ బొజ్జల సుధీర్ రెడ్డి గారి కి వచ్చినందున, వైసిపి పార్టీ వారు కక్షగట్టి నిన్నటి రాత్రి ఒంటరిగా ఉన్న సురేష్ మరియు వారి భార్యపై మూకుమ్మడి దాడి చేసి కత్తులతో రాడ్లతో అత్యంత కిరాతకంగా తల మీద కొట్టి,మహిళ అని కూడా చూడకుండా పళ్ళు రాలిపోయే విధంగా దాడులు జరిపారు. అడ్డు వచ్చిన

రాజాపై వెంకటసుబ్బయ్య పై కూడా దాడి చేసి, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసము.అధికారం పోయినా కూడా అధికారంలో ఉన్నట్టే వ్యవహరించడం, పోలీసులు వారికి వంత పలకడం సీఐ మరియు కానిస్టేబుల్ ఇద్దరూ రాత్రి 11 గంటల సమయంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా అర్ధాంతరంగా పచ్చి బూతులు మాట్లాడి అక్కడి నుంచి వారిని తరిమి వేయడం ఎంతవరకు సమంజసం అని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ధ్వజమెత్తారు. ఇన్ని సంవత్సరముల పరిపాలనలో ఏరోజైనా ఇటువంటి చర్యలు జరిగాయా ఇప్పుడు ప్రభుత్వం మారినా కూడా వైసిపి వారికి వంత పలకడం ఎంతవరకు సమంజసం. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, సునీల్, సుబ్రహ్మణ్యం, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

టి.ఎస్.అగ్రహారంలో ఘనంగా ఆడికృత్తిక వేడుకలు

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

ఆలయ మర్యాదలతో సత్కరించిన నిర్వాహకులు

పలమనేరు జూలై 29,(పెన్ పవర్): పలమనేరులో ఆడికృత్తిక వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రధానంగా పలమనేరు మున్సిపల్ పరిధిలోని టీఎస్ అగ్రహారంలో వెలసి ఉండు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆడికృత్తిక వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి స్థానిక టిడిపి నేతలతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా నిర్వహించిన పూజాకార్యక్రమాలలో ఆయన పాల్గొని స్వామివార్లను వేడుకున్నారు. ఆలయ అర్చకులు మరియు కమిటీ సభ్యులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందించి సత్కరించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండేలా ఆ దేవుని కృప మనందరిపై ఉండాలని వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బిసి కుట్టి, సుబ్రహ్మణ్యం గౌడ్,ఖాజాపీర్,నాగరాజు,శ్రీధర్,అమరనాథ రెడ్డి,శ్రీనివాసులు, సుబ్బు,చిన్నీ, సుధాకర్,నదీమ్, మోహన్,మురళీతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయానికి నాయకుల చిత్రపటాలు అందజేత

పలమనేరు జూలై 29,(పెన్ పవర్): పలమనేరు నియోజకవర్గ పరిధినందు గంగవరం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే అమరనాథరెడ్డి చిత్రపటాలను మండలటీడీపీ నాయకులు అందించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు, సచివాలయ ఉద్యోగి పార్థసారథిలకు అందించి కార్యాలయంలో ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రసాద్ నాయుడు,మాజీ సర్పంచ్ మురళి,
మండల ఎస్.సి. సెల్ అధ్యక్షులు రవి, పంచాయతీ టీడీపీ అధ్యక్షులు ఆనంద్, కార్యదర్శి బాలాజీ, నాయకులు చిట్టిబాబు, రామాంజనేయులు,
అశోక్,చంద్రప్ప,రఘు,యుగంధర్, గిరిధర్ గోపాల్,రెడ్డప్ప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానగిరి క్షేత్రాన్ని దర్శించుకున్న కోలా ఆనంద్

ఆడికృత్తిక సంధర్భంగా భక్తులకు అల్పాహారం పంపిణీ చేసిన భాజాపా రాష్ట్ర మీడియా కార్యదర్శి కోలా ఆనంద్.

పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.జూలై 29:
ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ పట్టణంలోని విజ్ఞానగిరి క్షేత్రము నందు వెలసిన శ్రీ సుబ్రమణ్యం స్వామిని బీజేపీ నేతలతో కలిసి మ్రొక్కులు తీర్చుకోని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరా స్వామివారి దేవస్థానానికి అనుబంధ అలయమైన కుమారస్వామి తిప్పపైన వెలసిన విజ్ఞానగిరి సుబ్రమణ్యం స్వామీవారికి ఆషాఢమాసంలో వచ్చే కృత్తిక నక్షత్రం రోజును పురస్కరించుకుని ఆడికృత్తికా బ్రహ్మోత్సవాలు ప్రతియేటా అంగరంగ వైభవంగా జరుగుతాయని తెలియజేసారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా మ్రొక్కులు తీర్చుకొనేందుకు వేలాదిమంది తరలి రావడం జరుగుతుందని తెలిపారు. వారికి మెరుగైన సేవలు అందిస్తున్న దేవస్థానం సిబ్బంది అభినందనీయం. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు స్వామివారు ఆశీస్సులను మెండుగా ప్రసాదించాలని మ్రొక్కుకోవడం జరిగిందని కోలా ఆనంద్ తెలిపారు. అనంతరం బీజేపీ యువమోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి ఆర్. హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో గుడి ఆవరణంలో ఏర్పాటు చేసిన అల్పాహారం, స్వీట్లు, మజ్జిగ మరియు ప్రసాదాలు వితరణలో పాల్గొని భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీమోర్చా సభ్యులు ఎస్వీ రమణ, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జీవి అమర్నాథ్, పట్టణ ప్రధానకార్యదర్శి పుణ్యం డిల్లీ కుమార్, యువమోర్చా పట్టణ అధ్యక్షులు తానికొండ్ల భరత్ కుమార్ నాయుడు, పెద్దదాసరి శివా రెడ్డి, సజ్జల హరీష్, సాయి, నాని, షేక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.